యువ ఆరోగ్యంపై పొగాకు

- పొగతో చిన్న వయసులోనే క్యాన్సర్ల ముప్పు
- నేడు ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినం

ఏడేళ్ల కుర్రాడికి నోటిలో పుండు వచ్చింది. ఎంతకీ తగ్గకపోవడంతో తల్లిదండ్రులు వైద్యులకు చూపించారు. పరీక్షలు చేస్తే నోటి క్యాన్సర్ బయటపడింది. తల్లిదండ్రులు నమ్మలేదు. పొగాకు, ఇతర వ్యసనాలు లేని పిల్లాడికి నోటి క్యాన్సర్ ఎలా వస్తుందని ఆరా తీయగా పిల్లాడిని వాళ్ల తాత ఒడిలో కూర్చొబెట్టుకొని ఆడిస్తూ.. మరోవైపు చుట్ట తాగే వారని తెలిసింది. ఆ పొగ పిల్లాడి శరీరంలోకి వెళ్లి కొన్నాళ్లకు నోటి క్యాన్సర్ బారిన పడినట్లు వైద్యులు తేల్చారు.

పొగాకు చాలామంది ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. ముఖ్యంగా యువత ధూమపాన కారక క్యాన్సర్ల బారిన పడుతున్నారు. నగరంలో ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తున్న వారిలో 30-40% మంది వీరే ఉంటున్నారు. 12-14 ఏళ్ల వయసులోనే చాలామంది పొగతాగడానికి అలవాటు పడుతున్నారు. చుట్ట, బీడీ, సిగరెట్టు మాత్రమే కాదు.. పాన్ మసాలా, ఖైనీ, తంబాకు, ఈ-సిగరెట్ రూపంలో తీసుకుంటున్నారు.

ఈనాడు, హైదరాబాద్

పదిరకాల క్యాన్సర్లు: నోటి, అంగిలి, స్వరపేటిక, అన్నవాహిక, రొమ్ము, సర్విక్స్, యారినరీ బ్లాడర్, ఉదరకోశ, ఊపిరితిత్తులు, క్లోమగ్రంధి క్యాన్సర్లు వస్తాయి. పొగతాగే వారిలో పక్షవాతం, గుండె జబ్బులు, కాళ్లు, చేతులకు రక్తసరఫరా ఆగిపోవడం, కంటిచూపు కోల్పోవడం, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్(సీవోపీడీ) తదితర జబ్బులొస్తాయి.

ఈ-సిగరెట్లు ప్రమాదమే

ఈ-సిగరెట్‌ను ఎలక్ట్రానిక్ నికోటిన్ డెలివరీ సిస్టమ్ (ఈఎన్‌డీఎస్) అని పిలుస్తారు. ద్రవరూపంలోని నికోటిన్.. సిగరెట్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరంలో ఉంటుంది. సాధారణ సిగరెట్ కంటే దీన్ని దీర్ఘంగా పీల్చాల్సి రావడంతో ఎక్కువగా పొగ ఊపిరితిత్తులకు చేరుతుంది.

మహిళల్లో సైతం...

ఇటీవల మహిళల్లోనూ ధూమపానం అలవాటు పెరుగుతోంది. గర్భంతో ఉన్న సమయాల్లో పొగాకు ఏ రూపంలో తీసుకున్నా అది పుట్టే శిశువుపై ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రొమ్ము, ఊపిరితిత్తులు, అండాశయ క్యాన్సర్లతోపాటు గుండె కవాటాల్లో పూడిక తదితర రుగ్మతల బారిన పడే ముప్పు తప్పదు.

బహిరంగ ప్రదేశాలు.. భయం లేదు..: చట్ట ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నేరం. ఇందుకు రూ.200ల జరిమానా ఉంది. తక్కువ మొత్తమే కావడంతో పొగరాయుళ్లు భయపడటం లేదు.

ఈ సూత్రాలు పాటిస్తే...

- పొగతాగాలనిపించే సమయాల్లో ఇతర కార్యకలాపాలు, కార్యక్రమాల్లో మునగడం
- పదేపదే లోతైన శ్వాస తీసుకోవడం వల్ల ధూమపానం చేయాలనే కోరిక తగ్గుతుంది
- సిగరేట్ తాగాలనిపిస్తే గ్లాసుడు నీళ్లు తాగి చూడండి

ఎంఎన్‌జే ఆసుపత్రిలో రోగుల సంఖ్య

క్యాన్సర్ రకం	2021	2022	2023	2024
ఓరల్ క్యాన్సర్లు	1912	2220	2473	2084
ఊపిరితిత్తులు	649	708	675	749
ఉదరం	270	450	361	423
సర్విక్స్	1033	1095	1128	1262

పాసివ్ స్మోకింగ్‌తో ఎక్కువ ప్రమాదం

పొగతాగడం వల్ల నోటి, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు పెరుగుతున్నాయి. బాధితుల్లో 60-70% మంది 3-4 స్టేజీల్లోనే వస్తున్నారు. ఎదుటివారు సిగరేట్ తాగుతున్నా ఆ పొగ పీల్చే వారికి మరింత ప్రమాదం. తాగేవారికి శరీరం కొంత పొగతాగడం మానేసినా సరే పదేళ్ల తర్వాతే కొంత రిస్క్ తగ్గుతుంది.

-డా.శ్రీనివాస్, డైరెక్టర్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి

ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరం

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం వేడుకలు నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది.

చిన్నారిపై లైంగిక దాడి

గౌతంనగర్, న్యూస్‌టుడే: అభం.. శుభం తెలియని చిన్నారిపై ఓ కామాంధుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన మల్కాజిగిరి ఠాణా పరిధిలో జరిగింది. సీఐ సత్యనారాయణ వివరాల ప్రకారం.. పాత మల్కాజిగిరిలో ఉంటున్న **అశోక్**(19) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పక్క ఇంటిలోని ఏడేళ్ల పాపకు మాయమాటలు చెప్పి గురువారం రాత్రి ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. చిన్నారి విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు మల్కాజిగిరి ఠాణాను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

నమ్మి పెట్టుబడులు పెడితే.. నిండామునిగారు

జీడిమెట్ల, న్యూస్‌టుడే: తమ సంస్థలో పెట్టుబడి పెడితే భారీగా లాభాలు ఇస్తామంటూ నమ్మించింది నట్టేట ముంచిది ఓ సంస్థ. మెదక్ జిల్లా అల్లాదుర్గం ప్రాంతానికి చెందిన తాండ్లే చౌదరి స్వాతి, ఐడీపీఎల్ గిరినగర్‌కి చెందిన వడ్డెగర్ బాలాజీ స్నేహితులు. రెండున్నర ఏళ్ల క్రితం చింతల్ ప్రధాన రహదారిలో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్' పేరుతో ఓ సంస్థను ఏర్పాటు చేశారు. తమ సంస్థలో పెట్టుబడులు పెడితే, తాము స్టాక్ మార్కెట్‌లో మదుపు చేసి భారీ లాభాలు వచ్చేలా చేయడంతో పాటు పెట్టుబడి పెట్టిన సొమ్ము నుంచి ప్రతి నెల 10శాతం చొప్పును నేరుగా ఖాతాల్లో జమ చేస్తామని ప్రచారం చేశారు. తొలుత కొంత మందికి సక్రమంగా డబ్బు చెల్లించారు. మదుపుదారులకు ఇంకా ఆశ చూపి స్పందించచడం మానేశారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారంతా రూ.6.50 కోట్లు వరకు పెట్టుబడి పెట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సుమారు పదిహేను వందల మంది బాధితులు ఉన్నారని, రూ.100 కోట్లకుపైగా మోసం జరిగినట్లు బాధితులు చెప్పారు. కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.స్వాతిని అదుపులోకి తీసుకొని రహస్యంగా విచారిస్తున్నట్లు సమాచారం.

ఆ నంబర్ నుంచి ఫోన్ వస్తే జాగ్రత్త

ఈనాడు, హైదరాబాద్: జలమండలి పేరుతో గుర్తు తెలియని నంబర్ల నుంచి నల్లా బిల్లు చెల్లించకుంటే కనెక్షన్ తొలగిస్తామని పంపిస్తున్న సందేశాలకు స్పందించొద్దని జలమండలి ఓ ప్రకటనలో కోరింది. గత నెల నల్లా బిల్లు చెల్లించకుంటే కనెక్షన్ కట్ చేస్తామంటూ 84271 56645 నంబరు నుంచి వినియోగదారులకు ఫోన్లు వస్తున్నాయని హెచ్చరించారు. వివరాల కోసం 90649 53421 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త జియోసైన్స్ అవార్డుకు ఎంపిక

ఈనాడు, హైదరాబాద్: జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ(ఎన్‌జీఆర్ఐ) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రాంమోహన్ ప్రతిష్ఠాత్మక నేషనల్ జియోసైన్స్ అవార్డు 2024కు ఎంపికయ్యారు. భూ రసాయన పరిశోధనల్లో చేసిన విశేషమైన కృషికిగాను కేంద్ర గనుల మంత్రిత్వశాఖ ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది.

కాంగ్రెస్ కమిటీల కూర్పు దారుణం: దాసోజు

ఫిల్మ్‌నగర్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో ఏఐసీసీ ఆమోదించిన కమిటీల కూర్పును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ శుక్రవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.. 'ఈ నియామకాలు ఉదయపూర్ డిక్లరేషన్‌కు, కులగణన ఆత్మకి, సామాజిక నాయకత్వానికి విరుద్ధంగా ఉన్నాయి. ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, మహిళలు.. వీళ్లే దేశానికి మూలస్తంభాలు. రాహుల్ గాంధీ నినదించిన 'జిత్నీ ఆబాదీ.. ఉత్నా హక్' ఆత్మ ఈ నియామకాల్లో ఎక్కడ ఉంది?, మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఇవ్వలేదు. రాష్ట్ర ఆర్థిక కమిషన్, వ్యవసాయ కమిషన్ లాంటి రాజ్యాంగ పదవులు నిర్వహిస్తున్న నేతలనే మళ్లీ పార్టీ కీలక పదవుల్లో నియమించడం చట్ట రీత్యా పెద్ద తప్పిదమ'ని ఆయన విశ్లేషించారు.

10 నుంచి జీఆర్ఈ, జీమాట్, ఐఈఎల్‌టీఎస్, టోఫెల్‌లలో ఉచిత శిక్షణ

అంబర్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సహకారంతో.. విదేశీ విద్య అర్హత పరీక్షలైన జీఆర్ఈ, జీమాట్, ఐఈఎల్‌టీఎస్, టోఫెల్‌లలో ఎస్సీ విద్యార్థులకు ఉచిత శిక్షణ జూన్ 10 నుంచి మూడు నెలల పాటు ఉంటుందని కెరీర్స్ అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ పి.అరవింద్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ... డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్థులు శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. పేర్ల నమోదుకు 81067 38252, 93470 38873, 75690 14059 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

విమానాశ్రయంలో గంజాయి పట్టివేత

శంషాబాద్, న్యూస్‌టుడే: బ్యాంకాక్ నుంచి రహస్యంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న సంఘటన శంషాబాద్ విమానాశ్రయంలో శుక్రవారం చోటుచేసుకుంది. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఎండీ రెహన్, రిజ్వాన్ హుస్సేన్ బ్యాంకాక్ నుంచి స్వదేశానికి బయలుదేరారు. 12 కిలోల గంజాయిని చిన్న పొట్లాల్లో ప్యాకింగ్ చేసి సామగ్రిలో రహస్యంగా భద్రపరచి.. థాయ్ ఎయిర్‌లైన్స్ టీజీ-329 విమానం ఎక్కారు. శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన వారిపై అనుమానం రావడంతో సామగ్రిని తనిఖీ చేయగా గంజాయి అక్రమ రవాణా గుట్టురట్టయింది. గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేశారు

'అపోలో'లో నోటి క్యాన్సర్ స్క్రీనింగ్

ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రపంచ పొగాకు రహిత దినం సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని అపోలో క్యాన్సర్ సెంటర్‌లో నోటి క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి 'ఓరాలైఫ్' అనే ప్రోయాక్టివ్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించింది. అంకాలజిస్టులు ఉమానాథ్‌నాయక్, అర్షిద్ హుస్సేన్ హకీమ్, అభిషేక్ బుదారపులు దీన్ని ప్రారంభించారు. ఇందుకు సంబంధించి అపోలో క్యాన్సర్ సెంటర్, ఇషా ఫౌండేషన్‌లు భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. అనంతరం హెడ్‌అండ్‌నెక్ సర్జికల్ అంకాలజిస్ట్ డా. ఉమానాథ్‌నాయక్ మాట్లాడుతూ.. పొగాకు వ్యసనాలు, సరైన నోటి శుభ్రత లేకపోతే తల, మెడకు క్యాన్సర్ల ముప్పు పొంచి ఉందన్నారు.

కార్యక్రమంలో ఉమానాథ్‌నాయక్, రవీంద్రబాబు, అర్షిద్ హుస్సేన్ హకీమ్, అభిషేక్, సుధీర్‌లు

ఆరోగ్యం, పోషకాహారంపై అధ్యయన నివేదిక

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: గిరిజన ప్రాంతాల్లోని మహిళల్లో పౌష్టికాహారలోపం తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. నగరంలోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్‌స్టడీస్‌లో.. విద్య, అభ్యాసం, ఆరోగ్యం, పోషకాహారం, పనికి సంబంధించి రూపొందించిన తెలంగాణ ఫ్యాక్ట్ షీట్స్ ఏడో దశ సర్వే పుస్తకం విడుదల కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ప్రొ. రేవతి, డా.ఎస్ మహేంద్రదేవ్, డా.పద్మజ, రేణూసింగ్, ప్రొ.పి.పృథ్వీకర్‌రెడ్డి, సుల్తానాత్ ఖాన్, జాదవ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ మృతిపై దర్యాప్తు ముమ్మరం

రహ్మత్‌నగర్, న్యూస్‌టుడే: భారాస మైనార్టీ నాయకుడు సర్దార్ మృతికేసులో బోరబండ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తోపాటు ఆయన భార్య హబీబా సుల్తానా, సప్తగిరి తదితరులపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే సర్దార్ నివాసం వద్ద ఉన్న సీసీ కెమెరాలను గుర్తించే పనిలో పడ్డారు. మరోవైపు ఫసియుద్దీన్, హబీబా సుల్తానా దంపతుల ఆచూకీ తెలియడం లేదు. కార్పొరేటర్ దంపతులు, సప్తగిరి తదితరులపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో న్యాయవాది రామారావు పిటిషన్ దాఖలు చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకొనేలా పోలీసులను ఆదేశించాలంటూ కోరారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం రాత్రి బోరబండ ఎస్ఆర్‌టీ నగర్‌లో సర్దార్ కుటుంబ సభ్యులు, స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

'గద్దర్ పురస్కారాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం'

నినాదాలు చేస్తున్న ప్రపుల్ రాందెడ్డి, మహమ్మద్ రఫీ, సుధాకర్

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ సినిమా కళాకారులు, రచయితలు, గాయకులు, సినిమాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ సినిమా వేదిక ఆందోళన వ్యక్తం చేసింది.ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ సినిమా పురస్కారాలు అందుకు నిదర్శనమని తెలియజేసింది. దీనిని దృష్టిలో పెట్టుకుని గద్దర్ ఫిల్మ్ పురస్కారాలను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. శుక్రవారం బషీర్‌బాగ్ దోశ్‌ధారక భవన్‌లో తెలంగాణ సినిమా వేదిక కో కన్వీనర్ మోహన్ భైరాగి అధ్యక్షతన పురస్కారాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై సమావేశం నిర్వహించారు. తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాందెడ్డి, సినీ దర్శకుడు మహమ్మద్ రఫీ, సీనియర్ పాత్రికేయుడు స్కైబాబా, వేదిక రాష్ట్ర కన్వీనర్ లారా, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ మాట్లాడారు. తెలంగాణ సినిమాలకే గద్దర్ పురస్కారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అతివేగానికి యువకుడి బలి

గచ్చిబౌలి: రెడీమిక్స్ లారీ ట్రాలీ ఆటోను ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందరు.గచ్చిబౌలి ఎస్ఐ మహేష్‌గౌడ్ వివరాల ప్రకారం.. గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లోని లేబర్‌అడ్డా వద్ద శుక్రవారం ఉదయం ఓ ట్రాలీఆటో కూలీలను ఎక్కించుకొని వట్టినాగులపల్లి వైపు బయలుదేరింది. ఇంతలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన రెడీమిక్స్ లారీఆటోను ఢీకొట్టింది. ట్రాలీఆటో పల్టీకొట్టగా అందులో ఉన్న వారంతా కిందపడి గాయపడ్డారు. బీహార్‌కు చెందిన దిల్‌కుష్‌కుమార్ (22) తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

చెరువులో మునిగి బాలుడి మృతి

కీసర: శామీర్‌పేట్ మండలం ఉప్పర్‌పల్లికి చెందిన కుంటల వెంకటేష్ మౌనిక దంపతుల కుమారుడు కేతన్(6) వేసవి సెలవులు కావడంతో 2 రోజుల క్రితం అంకిరెడ్డిపల్లిలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. శుక్రవారం గ్రామ సమీపంలోని పోచమ్మ గుడి వెనక శ్యామల కట్టచెరువులో కుటుంబ సభ్యులు చేపలు పట్టేందుకు వెళుతుంటే వారితో వెళ్లాడు. అందరూ చేపలు పడుతుండగా బాలుడు ప్రమాదవశాత్తూ నీటిలో పడిపోయాడు. దీన్ని ఎవరూ గమనించలేదు. సాయంత్రం మృత దేహమై తేలాడు.

కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న వివిధ సంఘాల నేతలు

హైదరాబాద్, న్యూస్‌టుడే: నిజాం నిరంకుశ వ్యతిరేక పోరాట యోధుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ తట్టుకోలేక పదవులను తృణప్రాయంగా భావించి మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగమూర్తి అని ఫెడరేషన్ ఛైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుజ్జ సత్యం కొనియాడారు. జూన్ 2న జలదృశ్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ వేడుకల గోడపత్రికను శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు.

పేదల భూ సమస్యలు వెంటనే పరిష్కరించండి

ధర్నాలో పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ఇతర నాయకులు

ఆదిభట్ల, న్యూస్‌టుడే: పేదల భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. శుక్రవారం కొంగరకలాన్‌లోని రంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఫార్మాసిటీ రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలన్నారు. 121 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. తాడిపర్తి, కుర్మిద్ద, నిజ్జిక్ సింగారం, నందివనపర్తి గ్రామాల్లో 37ఎ భూముల రైతులకు పాస్ పుస్తకాలు అందజేయాలని పేర్కొన్నారు. కందుకూరులో నిరుపేదలకు ఇచ్చిన పట్టాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.

చికెన్ ధరలు

ఫారంరేటు	110-00	డ్రెస్డ్	191-00
రిటైల్	132-00	స్కిన్‌లెస్	218-00

జై గోమాత! జైజై గోమాత!

మీ గోమాత పరిరక్షణ కోసం ఓ ధర్మ పిలుపు!

- ఈరోజుల్లో వేలాది గోమాతలు కబేలాలకు పంపించబడుతున్నాయి.
- హైదరాబాద్‌లో 10,000 పైగా 1 ఎకరా పైగా ఉన్న గేటెడ్ కమ్యూనిటీస్ ఉన్నాయి.
- ప్రతి కమ్యూనిటీలో కనీసం 2 గోమాతల్ని రక్షించగలిగితే..

గోమాత సేవ వల్ల కలిగే అమూల్య ప్రయోజనాలు:

- గోమయం - చెట్లకు ఎరువుగా మారుతుంది.
- గోమయం - క్రిమి సంహారకంగా ఉపయోగపడుతుంది.
- గోమయం - సెల్‌ఫోన్ రేడియేషన్ నుండి రక్షణ
- పిడకలతో - పవిత్ర వాతావరణం
- గోసేవ - వర్షాల సముచిత అకాలం
- గోసేవ - ప్రకృతి వైపరీత్యాల నివారణ
- గోసేవ - శరీర, మానసిక ఆరోగ్యానికి రక్షణ

ఈ ప్రీత్యేకార్థాన్ని ఓ యజ్ఞంగా భావిద్దాం!

- ప్రతి అపార్ట్‌మెంట్ కమిటీ/ ధనవంతులు ముందుకు రండి!
- మీ అపార్ట్‌మెంట్‌లో గోమాతల కోసం స్థలం కల్పించండి
- ఒక గోపాలకుడును నియమించండి
- గోమయ వినియోగం ద్వారా కమ్యూనిటీ ఆరోగ్యాన్ని కాపాడండి
- గోమాత పరిరక్షణ = ధర్మ పరిరక్షణ
- ధర్మాన్ని రక్షిస్తే అది మిమ్మల్ని రక్షిస్తుంది. ధర్మో రక్షతి రక్షితః

గోమాత బాగుంటేనే.. భూమాత బాగుంటుంది!

- గోమాత రక్షణ సంఘం, నార్సింగి

రోడ్డు ప్రమాదంలో తల్లీకూతురు దుర్మరణం

సాయి చైత్ర

ఇటిక్యాల, న్యూస్‌టుడే: విహారయాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో తల్లీకూతురు మృతిచెందిన ఘటన గద్వాల జిల్లా మునుగాల గ్రామశివారులో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్ కథనం మేరకు.. నిజాంపేటకు చెందిన ఎర్రవెంకట బాబ్జి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 24న భార్య, పిల్లలతో కలిసి ఊటీకి సొంత కారులో వెళ్లారు. యాత్ర ముగించుకుని 29న ఊటీ నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. శుక్రవారం ఉదయం మునుగాల గ్రామశివారులో జాతీయ రహదారి పక్కన నిలిపిన లారీని వెనకాల నుంచి ఢీకొట్టడంతో కారు ఎడమవైపు కూర్చున్న శ్రావణి(38) తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. తీవ్ర గాయాలైన చిన్నకూతురు సాయిచైత్ర(7) ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు.

'ప్రైవేటు కళాశాలలతో ఉన్నత విద్యామండలి కుమ్మక్కు'

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: ఉన్నత విద్యామండలి అధికారులు ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలతో కుమ్మక్కై కోర్సు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పృథ్వీ, అనిల్ ఆరోపించారు. ఇంజినీరింగ్ ఫీజుల పెంపును నిరసిస్తూ మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయం ఎదుట పీడీఎస్‌యూ ధర్నా చేపట్టింది. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని చాలా ఇంజినీరింగ్ కళాశాలల్లో టీచింగ్ స్టాఫ్ లేకుండానే కొనసాగుతున్నా ఉన్నత విద్యామండలి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌ను కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

మహిళలకు తెలియకుండా వారి పేర్లపై రుణాలు

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: మహిళల గుర్తింపు కార్డులను తీసుకుని, వారికి తెలియకుండా వ్యక్తిగత రుణాలు (పర్సనల్ లోన్) తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై మధురానగర్ ఠాణాలో కేసు నమోదైంది. యాదగిరినగర్‌లో నివాసముంటున్న దివెనకు ఓ మహిళ ద్వారా రాజశేఖర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. మీ బ్యాంకు ఖాతా వివరాలు తనకు ఇస్తే నెలకు రూ.20వేలిస్తానని, తాను స్టిరాస్తి (రియల్ ఏస్టేట్) వ్యాపారం చేస్తున్నానని, తనకు వచ్చే నగదును మీ ఖాతాలో వేసి తీసుకుంటానని నమ్మించాడు. నమ్మిన దివెన తనతోపాటు మరో స్నేహితురాలైన నవజ్యోతితో రాజశేఖర్‌ను కలిసింది. ముసాపేట్‌లోని ఓ ప్లాట్‌కు తీసుకెళ్లిన రాజశేఖర్ అక్కడ వారి ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో పాటు కొన్ని కాగితాలపై ఇద్దరి సంతకాలు తీసుకున్నారు. అనంతరం ఐసీఐసీఐ బ్యాంకులో ఖాతాను తెరిపించారు. కొత్తగా 2 సిమ్‌కార్డులను దివెన, నవజ్యోతి పేర్లపై తీసుకున్నారు. 3 నెలలపాటు వారి ఖాతాల్లో రూ.20 వేలు వేసిన రాజశేఖర్ అనంతరం ఆపేశాడు. రాజశేఖర్‌కు ఫోన్లు చేస్తే స్పందించకపోవడంతో ఈ నెల 21న ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లి ఆరాతీయగా దివెన పేరుమీద రూ.10 లక్షలు, నవజ్యోతి పేరుమీద రూ.15 లక్షల పర్సనల్ లోన్లు తీసుకున్నట్లు తెలిసింది. తమకు తెలియకుండా తమ పేర్ల మీద వ్యక్తిగత రుణాలు తీసుకున్న రాజశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

OMKARA ASSETS RECONSTRUCTION Pvt. Ltd.

ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: కొహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబాయి-400028 | ఫోన్: 022-6823 1111 9967827525 | ఇమెయిల్: ritesh.sawant@omkaraarc.com | www.omkaraarc.com | సీఐఎన్: U67100TZ2014PTC020383

ప్రకటన

ఇందులోని అన్ని హక్కులు, టైటిల్, ప్రయోజనాలు మరియు ఆసక్తికారణంలేదోసహా సహితమైన సెక్యూరిటైజేషన్‌లోపాటు BPL ఇంజినీరింగ్ లిమిటెడ్ (కిస్మత్‌కేస్‌లో వ్యక్తి)నకే విధించిన సమస్తాంతాంక సంబంధిని, వర మరియు స్థిర ఆస్తుల విక్రయానికి ప్రచురించిన 15 మే 2025 నాటి ఇ-వేలం అమ్మకం ప్రకటను చూడగలరు.

సదరు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ అసెట్ కొరకు షెడ్యూలు చేయబడిన ఇ-వేలం ఇప్పుడు 31 మే 2025 మండే 06 జూన్ 2025 వరకు పొడిగించుకోవడమైనది. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మార్పుచేయబడిన సమయ పట్టికను గమనించగలరు.

బిడ్ దాఖలుకు చివరి తేదీ	05 జూన్ 2025 (గురువారం) సా.5.00 గం.లోగా.
వేలం తేదీ	06 జూన్ 2025 (శుక్రవారం) మ.3.00 గం. నుండి సా.4.00 గం.వరకు.
తనిఖీ తేదీ	ఆధ్యర్థన ప్రకారం

అమ్మకం యొక్క మార్పు చేయబడిన నియమ నిబంధనలు: https://omkaraarc.com/auction.phpలో తెలుపబడినవి. పైన ఇందులోని అసక్తికి తెలుపబడినవి మినహా, 15-05-2025 తేదీ నాటి ఇ-వేలం ప్రకటనలోని మిగిలిన విషయాలు యథాతథం. ఇందులోని ఈ ప్రయోజనాలు మార్పుచేయబడవు, తెక్కుచెదరవు మరియు మార్పుబడవు.

తేదీ: 31-05-2025 సం/-

ప్రదేశం: మెదక్, తెలంగాణ. అథరైజ్డ్ సిగ్